క్లుప్తంగా

సరుకుల వితరణ



రుయా వద్ద పేదలకు అన్నదానం చేస్తున్న ఉద్యోగులు

తిరుపతి కల్చరల్: ప్రపంచ మేధావి బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం బైరాగిపట్టెడలోని మాతృశ్య అనాథ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు, కూలర్లను వితరణ చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికొండ సునీల్, శ్రీరాములు నాయక్, బాబు,డాక్టర్ ఎం.ప్రసాద్‌రావు పాల్గొన్నారు. అలాగే రుయా ఆసుపత్రిలో వైద్య ఉద్యోగులు, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆస్పత్రి వద్ద పేలు వెయ్యి మందికి అన్నదానం, పండ్లు వితరణ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, ఆర్ఎంఓ ఏపీ హంస, జిలా అధ్యక్షుడు రాజా, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డులో కారు ప్రమాదం

తిరుమల : తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో కారు ప్రమాదానికి గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. తిరుమల ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రకు చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం కారులో తిరుమలకు చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని మొదటి ఘాట్ రోడ్డు మీదుగా కిందకు దిగుతుండగా అలిపిరి సమీపంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న బ్యారికేడ్‌ను ఢీకొంది. కారు ముందరి టైర్ పేలడంతోనే ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

అనాథ ఆశ్రమానికి ఎస్బీఐ సాయం



వృద్ధాశ్రమానికి కూలర్లు, వస్తువులు అందిస్తున్న ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు

తిరుపతి(అలిపిరి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహాయంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్, టీటీడీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా బైరాగిపట్టెడలోని మాతృష అనాథాశ్రమానికి, భవానీనగర్‌లోని ఆదరణ వృద్ధాశ్రమానికి దాదాపు రూ.లక్ష విలువైన సరుకులు, కూలర్లు అందించారు. ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికొండ సునీల్ ప్రోత్సాహంతో తిరుపతి మాడ్యూల్ నాయకులు శ్రీరాములు నాయక్, బాబు తదితరుల ఆధ్వర్యంలో సాయం అందించారు. అలాగే టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడికొండ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడులు

- జగనన్నను రాళ్లతో కొట్టిస్తే.. ఆ నొప్పి ప్రతి పేదవాడి గుండెకు తగిలింది
- చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌వి హత్యా రాజకీయాలు
- మిమ్మల్ని ప్రజలు ఓట్లతో కొడతారు
- సీఎం జగన్‌పై దాడిని నిరసిస్తూ 10 వేల మందితో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి నిరసన



నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ తదితరులు

తిరుపతి మంగళం : విజయవాడలో 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వారి రౌడీలు, గూండాలచే రాళ్లతో కొట్టిస్తే ఆ నొప్పి ప్రతిపేదవాడి గుండెకు తగిలిందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. సీఎం జగన్‌పై జరిగిన రాళ్ల దాడికి నిరసనగా ఆదివారం తిరుపతి జీవకోనలో తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో పాటు కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ అనుబంధ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులతో పాటు సుమారు 10వేల మంది స్వచ్ఛందంగా నిరసనలో పాల్గొన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ గుండెలు అదిరేలా జై జగన్ అంటూ నినదించారు. ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి నల్ల కండువాతో ప్రతి ఒక్కరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడు అందించలేనన్ని సంక్షేమ పథకాలు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాళ్ల దాడి చేయించారని మండిపడ్డారు. వీరిని రాష్ట్ర ప్రజలు ఓట్లతో కొడతారని హెచ్చరించారు.

నేరుగా ఎదుర్కోలేక..

అనంతరం తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక, నేరుగా ఎదుర్కోలేక చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇలా దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. వారు ఎన్ని కుట్రపూరిత రాజకీయాలు చేసినా రాష్ట్ర ప్రజలంతా జగనన్ననే కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కుట్రపూరిత రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య



తిరుపతి ఎడ్యుకేషన్ : విజయవాడలో జరుగుతున్న బస్సు యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడి హేయమైన చర్య అని, ఈ దాడి దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం జగన్‌పై దాడి అప్రజాస్వామికమని, రాళ్ల దాడి చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

జనాదరణ ఓర్వలేకనే కుట్రలు



తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో సంక్షేమ సారథి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని కుట్ర కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ నిత్యం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ నీచపు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఏ.అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్లుగా ప్రజలు ఛీకొట్టినా అధికార వ్యామోహంతో దుర్మార్గపు మాటలతో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తమ కార్యకర్తలను సైకోలుగా తయారు చేసి తద్వారా సీఎం జగన్‌పై దాడులకు తెరలేపుతున్నారన్నారు.

చంద్రబాబుకు ప్రజాగ్రహం తప్పదు



తిరుపతి కల్చరల్: నవరత్నాల సృష్టికర్త, ప్రజాసంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు, దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ తెలిపారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాక్షేత్రంలో చేపట్టిన సిద్ధం సభకు జనం హోరెత్తుతున్నారని, అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు ఓటమి భయంతో దుర్మార్గపు దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సమావేశంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, దూదేకుల సంక్షేమ సంఘం తిరుపతి నగర కార్యదర్శి షరీఫ్, నాగూరినాగయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం



తిరుపతి కల్చరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడడం అమానుషమని వైఎస్సార్ సీ పీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ ఒక ప్రకట నలో తెలిపారు. కుట్ర రాజకీయాలకు బెదరని జన బలం కలిగిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని చంద్రబాబు కార్యకర్తలను ఉసికొల్పి భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

దాడులకు తెగబడడం దారుణం



తిరుపతి కల్చరల్: తెలుగు దేశం పార్టీ అలంభిస్తున్న ఆటవిక యుద్ధ తంత్రం ప్రజాస్వామ్యంలో ఫలించదని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండోసారి ఓడిపోబోతున్నామనే ఉక్రోశంతో ఏమి చేయాలో పాలుపోక భౌతిక దాడులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెగబడుతున్నారన్నారు. శనివారం నాడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడులకు తెగబడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం రణరంగంలో గెలిచేందుకు కావాల్సింది రాళ్లు కాదని ప్రజల మనసులు గెలవాలన్నారు. చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా మెలిగితే మంచిదని సూచించారు.

పిరికిపందల చర్య

తిరుపతి సిటీ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై శనివారం జరిగిన దాడి పిరికిపందల చర్యగా విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు, మేధావులు అభివర్ణించారు. సీఎం జగన్‌కు జనం బ్రహ్మరథం పడుతుంటే ఓర్వలేక ఆయనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని, ఎన్నికల కమిషన్ తక్షణమే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. సీఎం జగన్‌పై దాడిని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీయూ పరిపాలనా భవనం వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

సంక్షేమాన్ని అడ్డుకుంటున్న కూటమి

- టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం, జీతాలు పెంచడం తప్పా..?
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన చంద్రబాబు, పవన్ కూటమి
- ప్రజలకు మంచి చేయరు.. చేసేవాళ్లను చేయనీయ్యడు చంద్రబాబు
- చంద్రబాబు, పవన్ నీచరాజకీయాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



అశేష జనవాహిని నడుమ తిరుపతిలో కొనసాగుతన్న ప్రచారం

తిరుపతి మంగళం: రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని అడుగడుగునా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి అడ్డుకుంటోందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. తిరుపతి 48, 49వ డివిజన్ జీవకోనలో ఆదివారం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ అశేష జనవాహిని నడుమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో వారికి హారతులు పట్టి నీరాజనం పలికారు. గజమాలలతో ఘనంగా సత్కరించారు. పూలవర్షం కురిపిస్తూ జీవకోన అభిమానసంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న వలంటీర్లపై నీచమైన ఆరోపణలు చేసి వారి సేవలను అడ్డుకున్న ప్రజాద్రోహులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అన్నారు. ప్రతి నెల 1వ తేదీ తెల్లవారుజామున ఇంటివద్దకే వెళ్లి అవ్వాతాతలకు పెన్షన్ అందించకుండా చేశారని మండిపడ్డారు. దాంతో పాటు టీటీడీ ఉద్యోగుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ వారికి ఇంటి స్థలాలు ఇప్పించామని, అలాగే టీటీడీలో పని చేస్తున్న ఉద్యోగ కార్మికులకు జీతాలు పెంచితే వాటిపైనా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్న దుర్మార్గులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి అన్నారు. ప్రజలకు మంచి చేయరు ? చేస్తే చూసి ఓర్వలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన జగనన్నను ఎలాగైనా ఓడించాలన్న దురాలోచనతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎంతటికైనా తెగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం, తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ ఇంటింటికీ వెళ్లి తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని వివరించారు. కులాలను చూసి కాకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు.

బలహీన వర్గాల పక్షపాతి జగనన్న



భూమన అభినయ్‌రెడ్డికి ఖడ్గాన్ని బహుకరిస్తున్న వన్నెరెడ్లు సంఘం నేతలు

తిరుపతి అర్బన్: బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారితోపాటు వారి బిడ్డలు ఉన్నతస్థాయికి చేరుకోవాలనే గొప్ప సంకల్పంతో అనేక సంక్షేమ ఫలాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి నగరంలోని కొర్లగుంటలో పార్టీ అభిమాని, వన్నెరెడ్ల నేత తిరుపతి మునిరామిరెడ్డి నేతృత్వంలో ఆత్మీయసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ వన్నెరెడ్లు ఆది నుంచి తమతోనే ఉన్నారని, వారికి తాము ఎప్పుడూ అండగా నిలుస్తామని చెప్పారు. ప్రత్యేకంగా ఉన్నతమైన పదవులు ఇచ్చి ఎంతో గౌరవించామని వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి సహకరిస్తామని ఆయన వివరించారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2019–2024 వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలని చెప్పారు. టీడీపీ పాలనలో చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటి లేదన్నారు. తమకు ఒక్క చాన్స్ ఇస్తే 2024–2029 కాలంలో తిరుపతి నగరాన్ని మెట్రో సిటీల వరుసలో నిలుపుతామన్నారు.

100 శాతం హామీలన్నీ నెరవేర్చుతాం..

వన్నెరెడ్లు తిరుపతిలో తొండమాన్ చక్రవర్తి, పల్లవీ రాణి విగ్రహాల ఏర్పాటుతో పాటు ఓ కల్యాణ మండపాన్ని నిర్మించాలని కోరినట్లు చెప్పారు. తప్పకుండా మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వందశాతం మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని భరోసా ఇచ్చారు. సంఘం నేతలు అభినయ్‌రెడ్డికి కత్తిని ఖడ్గాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వన్నెరెడ్లు జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి, కులసంఘం నేతలు పాండురంగారెడ్డి, మునికృష్ణారెడ్డి, ధనుంజయులు, మురుగ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భరత నాట్యంతో అలరిస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన శ్రీనటరాజ్ డ్యాన్స్, మ్యూజిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా మహా గణపతి, వినాయక కౌతం, కల్యాణ రామ, మూషిక, జగడపు జగముల, భరత వేదమున, అదిగో అల్లదిగో, భో శంభో, శంకర శశిధర, చంద్రచూడ, వరాహ రూపం వంటి పాటలకు కళాకారులు హేమశ్రీ, లాలన్ రాజ్, జశ్వంత్, రిత్విక, దీపిక, వర్షిక, రేషిక, దీప్తి, దివ్య, సుమేద, శ్రీభువన, వహ్నితల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నృత్యాలను ప్రదర్శించగా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వాడవాడలా అంబేడ్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. నేటి యువతకు అంబేడ్కర్ ఆదర్శప్రాయులని వక్తలు కొనియాడారు.

- జిల్లావ్యాప్తంగా రాజ్యాంగ రూపశిల్పికి నివాళులు
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు



అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ శిరీష

తిరుపతి మంగళం: సమాజంలోని అంటరానితనం, అసమానతలను రూపుమాపిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా తిరుపతి నగరంలోని జీవకోన వద్ద తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని అభివర్ణించారు. దాంతోనే ఆయన పేదల గుండెల్లో మహనీయుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమల్లోకి తీసుకొచ్చారని తెలిపారు.

టీటీడీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో..

తిరుపతి(అలిపిరి): భారతీయ న్యాయనిపుణులు, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంకు – టీటీడీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీహరి, అసోసియేట్ అధ్యక్షుడు మణికంఠ, సభ్యులు అంకయ్య, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాన హక్కుల రూపశిల్పి అంబేడ్కర్

తిరుపతి కల్చరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం తిరుపతిలో అత్యంత వేడుకగా జరిగాయి. ఈ మేరకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా పూలతో ఏర్పాట్లు చేపట్టారు. ఉద యం నుంచి మధ్యాహ్నం వరకు పలు రాజకీయ పార్టీ ల నేతలు, ప్రజాసంఘాలు, కుల సంఘాల నేతలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మేధాశక్తిని, సామాజిక సేవలను కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్‌తో కలిసి ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంబేడ్కర్ భవన్ మేనేజ్‌మెంట్ కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం చైర్మన్ డాక్టర్ పి.పరమశివన్, అంబేడ్కర్ భవన్ కమిటీ సభ్యులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీ బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణగౌడ్ ఆధ్వర్యంలో, ఎస్వీయూ పాలక మండలి మాజీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం నేత మల్లారపు మధు ఆధ్వర్యంలో ఎస్వీయూ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ నేతలు ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో, అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర యాదవ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ, సీపీఐ, సీపీఎం, టీడీపీ నేతలు, వివిధ ప్రజా సంఘాల నేతలు అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తహసీల్దార్ కార్యాలయంలో

తిరుపతి అర్బన్: తిరుపతి తహసీల్దార్ కార్యాయలంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

తిరుపతి కల్చరల్: వెలసిటీ ఐఐటీ అండ్ నీట్ అకాడమీలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఇంపాక్ట్ ట్రైనర్ డాక్టర్ తహసున్నీసా బేగం, వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంకయ్య, రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్మూర్తి, వెలసిటీ ఐఐటీ నీట్ అకాడమీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో..

తిరుపతి సిటీ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నవభారత రాజ్యాంగ నిర్మాత అని, విద్యార్థులు ఆయన మార్గాన్ని అనుసరించాలని రిటైర్డ్ ఐజీ డాక్టర్ సుందర్ కుమార్ అన్నారు. స్థానిక సంస్కృత వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ పీబీ విజయ్‌కుమార్ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమాశ్రీ, వెంకటరావు, జేబీ చక్రవర్తి, చందూలాల్ పాల్గొన్నారు.

యువతకు అంబేడ్కర్ ఆదర్శనీయులు

తిరుపతి సిటీ : నేటి యువతరానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయమని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన తిరుపతి ఎస్వీ యూ ప్రధాన గేటు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహిళా వర్సిటీలో..

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీలో అంబేడ్కర్ చిత్రపటానికి వీసీ డి.భారతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ గీతావాణి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీయూలో..

తిరుపతి సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారత భాగ్యవిధాతగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ గంటా చక్రపాణి తెలిపారు. ఎస్వీయూ ప్రధాన గేటు వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఆయన వీసీ శ్రీకాంత్‌రెడ్డితో కలసి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ అప్పారావు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

తిరుపతి తుడా: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అభిప్రాయపడ్డారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే తిరుపతి రుయా ఆస్పత్రి ఏఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణ, సీఎంఓ డాక్టర్ అవినాష్, చిరంజీవి, యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సమాజ హక్కుల కోసం కృషి

తిరుపతి తుడా: స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆధ్వర్యంలో స్విమ్స్ శ్రీ పద్మావతి ఆడిటోరియంలో ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతి వేడుకను పెద్దఎత్తున నిర్వహించారు. సింహపురి వర్సిటీ రెక్టార్ డాక్టర్ ఎం.చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూపాల్, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వినర్ తాళ్లపాక దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

తిరుపతి క్రైమ్: భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదివారం తన కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ



ప్రసంగిస్తున్న రిటైర్డు ఐజీ సుందర్ కుమార్



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ, అధ్యాపకులు



తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ..

క్లుప్తంగా

నేడు పల్లెబాట..

భాకరాపేట : పల్లెబాట కార్యక్రమాన్ని జంగావాండపల్లె పంచాయతీలో చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ సింహాల విమల తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోమవారం ఉదయం 7 గంటలకు చినిగేపల్లెలో పల్లెబాట కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, డివిజన్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రామచంద్రాపురం: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం ఎస్ఐ చిరంజీవి తన సిబ్బందితో కలసి మండలంలోని గంగిరెడ్డిపల్లి ప్రధాన రహదారి వద్ద తిరుపతి, పచ్చికాపల్లం వైపు వెళ్తున్న వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహన చోదకులు తమ వాహన పత్రాలను తమ వెంట ఎల్లప్పుడూ తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి

పాకాల: మండలంలోని చెన్నుగారిపల్లి పంచాయతీ బార్లీకొండ బంగ్లా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మధునాయుడికి తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఆదివారం గ్రామంలో జరిగిన మధునాయుడి మొదటి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు పులికేశవమూర్తిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మయ్య, పవన్‌కుమార్, రమేష్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డులో కారు ప్రమాదం

తిరుమల : తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో కారు ప్రమాదానికి గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. తిరుమల ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రకు చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం కారులో తిరుమలకు చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని మొదటి ఘాట్ రోడ్డు మీదుగా కిందకు దిగుతుండగా అలిపిరి సమీపంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న బ్యారికేడ్‌ను ఢీకొంది. కారు ముందరి టైర్ పేలడంతోనే ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి లక్ష్మి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, నాయకులు





వెల్లువెత్తిన ప్రజాగ్రహం

- సీఎం వైఎస్ జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన పార్టీ శ్రేణులు
- ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ
- సంఘీభావంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు



చంద్రగిరిలో పార్టీ శ్రేణులు, ప్రజలతో కలసి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి: మేమంతా సిద్ధం కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు సీఎం వైఎస్ జగన్‌పై దాడికి పురమాయించడంపై ప్రజాగ్రహం వెల్లువెత్తింది. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం స్థానిక టవర్‌క్లాక్ వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ కొవ్వొత్తుల ర్యాలీకు ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి, లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళ్యం నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలివచ్చారు. నాయకులకు మద్దతుగా స్వచ్ఛందంగా ప్రజలు సైతం శాంతియుత ర్యాలీకు సంఘీభావం తెలిపారు. నల్లబ్యాడ్జీలను ధరించి, కొవ్వొత్తులను చేతబట్టి టవర్‌క్లాక్ నుంచి చంద్రగిరి నాగాలమ్మ కూడలి బైపాస్ వరకు ర్యాలీను నిర్వహించారు.

చంద్రగిరి జనసంద్రం..

జననేత సీఎం వైఎస్ జగన్‌పై దాడికి నిరసనగా చంద్రగిరి పట్టణంలో నిరసనలతో హోరెత్తింది. సుమారు కిలోమీటర్ మేర ర్యాలీలో నాయకులు, ప్రజలు పాల్గొనడంతో పట్టణం జనంతో కిక్కిరిసింది. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందుస్తుగా పోలీసులు చర్యలు చేపట్టారు.

ప్రతిపక్షాలు సిగ్గుపడాల్సిన విషయం

ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీకి కంచుకోటగా చెప్పుకునే విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి విశేష ఆదరణ రావడాన్ని తట్టుకోలేక దాడికి పాల్పడడం ప్రతిపక్షాలు సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. కూటమి నేతలకు మే 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేలా ప్రజలు ఓటు ద్వారా బలమైన సమాధానం చెప్తారన్నారు. ప్రజలకు కూడా ప్రతిపక్షాలపై అసహ్యంచుకుంటున్నారని, సీఎం వైఎస్ జగన్‌పై దాడికి నిరసనగా ప్రతి పల్లెలో ప్రజలు నిరసలకు పాల్పడుతున్నారని తెలిపారు. కొవ్వొత్తుల ర్యాలీలు వేలాదిమంది ప్రజలు మద్దతుగా రావడం చూస్తుంటే, సీఎం జగన్‌పై వారికి ఉన్న అభిమానం ఏపాటిదో అర్థం అవుతోందన్నారు. 15 రోజుల కిందట చంద్రబాబు నాయుడు ప్రజలను రెచ్చగొడుతూ సీఎం జగన్‌ను రాళ్లతో కొట్టండంటూ ప్రసంగించారని గుర్తు చేశారు. టీడీపీ కిరాయి రౌడీలే ఈ ఘాతకానికి పాల్పడ్డారని ఆరోపించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన శ్రీనటరాజ్ డ్యాన్స్, మ్యూజిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా మహా గణపతి, వినాయక కౌతం, కల్యాణ రామ, మూషిక, జగడపు జగముల, భరత వేదమున, అదిగో అల్లదిగో, భో శంభో, శంకర శశిధర, చంద్ర చూడ, వరాహ రూపం వంటి పాటలకు కళాకారులు హేమశ్రీ, లాలన్ రాజ్, జశ్వంత్, రిత్విక, దీపిక, వర్షిక, రేషిక, దీప్తి, దివ్య, సుమేధ, శ్రీభువన, వహ్నితల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నృత్యాలను ప్రదర్శించగా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపకలను అందజేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



భరత నాట్యంతో అలరిస్తున్న కళాకారులు

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: జిల్లాలోని యువత క్రీడారంగాల్లో రాణించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్, గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐతేపల్లి పంచాయతీలో గత 15రోజులుగా యువత క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఇందులో నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సుమారు 40కు పైగా జట్లు పాల్గొన్నాయి. ఆదివారం మైదానంలో ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. ఫైనల్స్‌లో పనపాకం దేవా లెవెన్స్, ఐతేపల్లి లెవెన్స్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. టోర్నీ విజేతగా పనపాకం దేవా లెవెన్స్ నిలవగా, రన్నర్‌గా ఐతేపల్లి లెవెన్స్ నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఫాజిలతో కలసి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని ఛేదించేందుకు సులువుగా ఉంటుందన్నారు. క్రీడా రంగంలో యువత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంజద్ ఖాన్, మల్లం రాజశేఖర్, కిషోర్, బావాజాన్, నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి

- ఆపదవేళ ఆదుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి మోహిత్‌రెడ్డి



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



అక్కగార్లకాలనీలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి.. ఆపద వేళ ఆదుకునే మనసు కలిగిన నాయకుడిగా ఎదుగుతూ మంచి పనులు చేసి మీ అందరి చేత శభాష్ అనిపించుకుంటాడు అంటూ చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక పట్టణంలోని జోగల కాలనీ, అక్కగార్లకాలనీ, బీడీ కాలనీ, దివ్యాంగుల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు పెద్దఎత్తున మద్దతు పలికారు. ఇంటింటా హారతులు పట్టి స్వాగతం పలికారు. మహిళలంతా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెవిరెడ్డి లక్ష్మికి హామీ ఇచ్చారు. అంతకుముందు ఆమె మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. తండ్రికి తగ్గ తనయుడిగా జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రజలే మా కుటుంబం

నియోజకవర్గంలోని ప్రజలందరూ తన కుటుంబ సభ్యులుగా భావించే వ్యక్తి చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధిని ప్రజలకు చూపించిన ఘనత చెవిరెడ్డిదే అన్నారు. ఆయన తనయుడు మోహిత్ రెడ్డి అతి చిన్న వయసులో తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవ కోసం పరితపిస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జ్ఞాన సంపన్నుడు అంబేడ్కర్





అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మోహిత్‌రెడ్డి , ర్యాలీలో పాల్గొన్న మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: 64 విభాగాల్లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి ప్రపంచ మేధావిగా కీర్తించే జ్ఞాన సంపన్నుడు బీఆర్ అంబేడ్కర్ అని ఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు కొనియాడారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను ఆయన కొనియాడారు. ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అయూబ్ ఖాన్, గురవయ్య, లక్ష్మీనరసయ్య, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు జయరామ్, మురళి, సుబ్రమణ్యం, జనార్దన్ రావు, అంజనప్ప, అభినయ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

భాకరాపేట : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని చిన్నగొట్టిగల్లు పంచాయతీ కార్యదర్శి మదనమోహన్‌రాజు అన్నారు. ఆదివారం ఉదయం చిన్నగొట్టిగల్లు మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ చూపిన మార్గం దేశానికి అనుసరణీయం అన్నారు.కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

పాకాల: స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ఎస్ఎఫ్ఓ గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అన్నారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన బొంబాయి షిప్ యార్డ్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ వారోత్సవాల్లో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అందరికి స్వీట్స్ పంచి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె.విశ్వనాథం, జి.రామకృష్ణ, ఆర్.భాస్కర్, ఎస్.మనోహర్‌రెడ్డి, బి.నాగార్జున, ఎస్.రాజేంద్రబాబు, జి.నరేంద్ర, బి.సురేంద్రబాబు, సి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: భారత రాజ్యాంగ రూపకర్త డా.బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డా బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్, ఎంపీటీసీ రాజేష్, నాయకులు పుష్పకాంత్‌రెడ్డి, చంద్రబాబు, మురళి, శంకర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

పాకాల : రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు మండలవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ వద్ద అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం..

సమ సమాజ స్థాపనకు, కులరహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. న్యాయవాదిగా ఆర్థికవేత్తగా ఆయన దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మునీశ్వర్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, డివిజన్ అధ్యక్షుడు నంగా కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ సురేష్, శ్యామల, సర్పంచులు కస్తూరి, గౌరీశంకర్‌రాజు, నాయకులు మునీర్, పవన్‌కుమార్, రాయలసీమ మోహన్, గోపి, డాక్టర్ శివకుమార్, జగన్నాథరెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, రామ్మూర్తి, భాను, సుధా, హరీష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రమేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులను వితరణ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు



ఎంపీడీఓ కార్యాలయంలో..



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



రామచంద్రాపురంలో..

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా..

- తిరుపతి రూరల్, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు మండలాల్లో వైఎస్సార్‌సీపీలోకి భారీ వలసలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుమలనగర్‌కు చెందిన జనసేన, టీడీపీ నేతలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబంపై దశాబ్దకాలంగా అదే ఆప్యాయత...అదే ఆదరణ కొనసాగుతోంది. అభివృద్ధి, సంక్షేమంతో పాటు సేవా కార్యక్రమాలతో నియోజకవర్గంలోని ప్రతి గడపలో అపూర్వ ఆదరణ లభిస్తోంది. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. తిరుపతి అర్బన్ మండలం తిరుమల నగర్ పంచాయతీకి చెందిన జనసేన, టీడీపీ నాయకులు వసంత్, గౌతమ్, విజయ్, హరి, విష్ణు, రామ్‌కుమార్, వెంకటేష్, ప్రభాకర్, సూరి, మునస్వామి పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఆదివారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాము ఈ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుకున్నామని తెలిపారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకు సంకల్పిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మద్దతుగా నిలిచి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని టీడీపీ, జనసేన నుంచి వచ్చిన నేతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో తిరుమల నగర్ పంచాయతీ అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి మండలంలో..

చంద్రగిరి మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం డోర్నకంబాల పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు సునీల్, శ్రీనివాసాచారి, శేఖర్, సుబ్రమణ్యం, నగేష్, శ్రీధర్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ఏళ్లుగా టీడీపీలో కొనసాగిన తాము వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చూపిన చొరవకు ఆకర్షితులయ్యామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యారాసి చంద్రశేఖర్ రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నవీన్, ప్రకాష్, కిషోర్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీ వలసలు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజామద్దతు పెరుగుతోంది. ఆదివారం 20 కుటుంబాల చేరికతో గ్రామం మొత్తం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచింది. ఆదివారం మండలం పరిధిలోని జంగావాండ్లపల్లె పంచాయతీ కూలివాండ్లపల్లెలో 40 కుటుంబాలు ఉండగా ఇప్పటికే 20 కుటుంబాలు తుమ్మలగుంట నివాసంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమాభివృద్ధిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అండగా నిలిచి గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, రమణ, వెంకటమ్మ, వెంకటస్వామి, సుబ్రమణ్యం, వెంకటేష్, మణి, సుబ్రహ్మణ్యం, బాలసుబ్రమణ్యం, రామలింగాచారి, రెడ్డెమ్మ, నారాయణమ్మ, సరోజ, హేమలత, నరసమ్మ, సుగణ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, రాజేశ్వరి ఉన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కొండారెడ్డి, సర్పంచ్ సింహాల విమల, నాయకులు భాస్కర్ రెడ్డి, రఘునాథరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వైఎస్సార్‌సీపీలో చేరిన డోర్నకంబాల టీడీపీ నేతలతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, కూలీవాండ్లపల్లెలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి